# అంత్య దినముల కాలము యొక్క మొదటి దినము

## (The First Day of the Last Days)

**అపొ. కార్య. 1 & 2 అధ్యాయములు**

**పాత్రులు:** దేవుడు, యేసుక్రీస్తు, పరిశుద్ధాత్మ, దేవదూతలు, అపొస్తలులు, విశ్వాసులు, యూదులు, యూదామతమునకు మారినవారు.

**అపొ. కార్య. 1 అధ్యా.**

తండ్రి పరిశుద్ధాత్మ వరమును వాగ్దానము చేసెను. 5వచనము. తండ్రి కాలములను సమయములను తన స్వాధీనమునందు ఉంచుకొనెను. 7వచనము. యేసు తన పునరుత్థానము తర్వాత, దేవుని రాజ్యమును బోధిస్తూ 40 దినములు గడిపెను. 3వచనము. ఆ తర్వాత ఆయన పరలోకమునకు తీసుకొనిపోబడెను. ఆరోహణ మాయెను. 9వచనము. యేసు తాను సింహాసనమునకు ఆరోహణమైన తర్వాత అపొస్త లులచేత చేయబడిన మొదటి ప్రార్థన విన్నపములలో ఒకటి యూదా ఇస్కరియోతు యొక్క పరిచర్యను భర్తీ చేయడానికి ఆయన మత్తీయను కోరుకుంటున్నాడా లేదా యూస్తును కోరుకుంటున్నాడా తెలుసుకోవడమైయున్నది. 24వచనము. యేసు ఆరోహణమైన తర్వాత అతి కొద్ది కాలములో అపొస్తలులు పరిశుద్ధాత్మతో బాప్తిస్మముపొందిరి. 4,5వచనములు. వారు శక్తిని పొందిరి. 8వచనము. చాలాకాలం క్రితమే యూదా ఇస్కరియోతునుగూర్చి దావీదు నోటిద్వారా పరిశుద్ధాత్మ మాట్లాడెను. 16వచనము. అపొస్తలులు పరిశుద్ధాత్మతో(లో) బాప్తిస్మము పొందు (ముంచబడు) వరకు వారు యెరూషలేములోనే వేచియుండాలని యేసుఆజ్ఞాపించెను. 4వచనము. వారు శక్తిని పొందిన తర్వాత యెరూషలేములోను యూదయలోను సమరయలోను మరియు భూదింగతముల వరకు ఆయన కొరకు సాక్షులైయుండిరి. 8వచనము. చివరగా ఒలీవల కొండ నుండి యేసు పరలోకమునకు ఆరోహణమవటం వారు చూసిరి. 11వచనము. వారు యెరూషలేమునకు తిరిగి వచ్చి అక్కడ మేడ గదిలో కూడుకొనిరి. 12,13వచనములు. యూదాను భర్తీ చేయడానికి యేసు ఎవరిని కోరు కొనెనో తెలుసుకొను నిమిత్తము చీట్లు వేయబడెను. ఆయన మత్తీయను ఎన్ను కొనెను. 26 వచనము. యేసు పరలోకమునకు తిరిగి వెళ్ళిన తర్వాత యెరూషలేములో 11 మంది అపొస్తలులతో పాటు సుమారు 120 మంది విశ్వాసులు కూడుకొనిరి. 15వచనము. కొంత మంది స్త్రీలు కూడా పాలుపొందిరి. యేసు తల్లి మరియు ఆయన సహోదరులు కూడా ఈ కూడికలో ఉండిరి. 14వచనము. తెల్లని వస్త్రములు ధరించు కొనిన ఇద్దరు (దేవదూతలు) యేసు మరల పరలోకము నుండి తిరిగి వచ్చునని శిష్యులకు చెప్పెను. 10,11వచనములు.

**అపొ. కార్య. 2 అధ్యా.**

దేవుని కొరకు యోవేలు ప్రవక్త పలికెను. 17వచనము. యేసు ద్వారా దేవుడు అద్భుతములు చేసెను. 22వచనము.

దేవుడు ముందుగా నిర్ణయించిన ప్రకారము యేసు మరణమునకు అప్పగింపబడెను. 23వచనము.

దేవుడు దావీదునకు ప్రమాణము చేసిన ప్రకారము నీ సంతానము (యేసు)ను నీ సింహాసనముమీద కూర్చుండబెట్టెదననెను. 30వచనము.

దేవుడు ఈ యేసును సమాధినుండి భౌతిక దేహముతో లేపెను. 24, 31, 32 వచనములు.

అద్భుతములు, మహాత్కార్యములు మరియు సూచక క్రియల ద్వారా మనుష్య కుమారుడైన నజరేయుడైన యేసుని దేవుడు మీకు పరిచయము చేసెను. 22 వచనము.

(యేసుక్రీస్తు) భూలోకమునకు రాకముందే దావీదు ప్రభువునుచూచెను. 25-28 వచనాలు.

తన శత్రువులను తన పాదముల క్రింద పాద పీఠముగా ఉంచు వరకు యేసుక్రీస్తుని తన కుడి పార్శ్వమున కూర్చుండ బెట్టెను. 33-35వచనాలు

ఆయనే ప్రభువు మరియు క్రీస్తు. 36వచనము.

**పెంతెకొస్తు దినము. 2:1. ప్రభువు యొక్క మహిమకరమైన దినము. 20వచనము.**

అపొస్తలులు సత్యమును మాట్లాడేలా ఆత్మ వారికి శక్తినిచ్చెను (పదకొండుమంది అపొస్తలులతో మత్తీయను చేర్చి, అపొ. కార్య. 1:26).

వారి స్వంత భాషలతో మాటలాడుట శ్రోతలు వినిరి. 1-6వచనములు.

తండ్రి యేసుక్రీస్తునకు వాగ్దానము చేసిన రీతిగా మహిమగల పెంతెకొస్తు దినమందు ఆత్మను క్రుమ్మరించెను. 33వచనము.

పేతురు పదునొకరితో కూడ లేచి జరుగుచున్న దానిని బట్టి యోవేలు ప్రవక్త ద్వారా చెప్పబడిన సంగతుల ప్రకారము పరిశుద్ధాత్మ క్రుమ్మరించబడెనని వివరించెను. 14-21.

యెరూషలేములోనున్న యూదులు మారుమనస్సు పొందవలెనని పేతురు వారికి పిలుపునిచ్చెను. 36వచనము.

మారుమనస్సు పొందిన నమ్మకస్థులైన విశ్వాసులు వారి పాపక్షమాపణను పొందు నిమిత్తము వారికవసరమైనదంతయు యేసు నామములో బాప్తిస్మము పొందుటయే. 38వచనము.

మారుమనస్సు పొందిన విశ్వాసులు పరిశుద్ధాత్మ అను వరము పొందిరి. 38-39 వచనములు.

పాప మరణముల అధికారము నుండి రక్షింపబడిన పాపుల సంఖ్యకు 3 వేలమంది చేర్చబడిరి. 41వచనము. వీరు అపొస్తులుల బోధయందును సహవాస మందును రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక నుండునట్లు తమ్మును తాము సమర్పించుకొనిరి. 42-47 వచనములు.

ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను (యేసు, దేవుని కొరకు తన మొదటి సంఘమును కట్టుచుండెను). 47వచనము.

అనేక దేశముల నుండి వచ్చిన భక్తి గల యూదులు తమతో తమ స్వంత భాషలతో అపొస్తలులు మాటలాడుట విని విభ్రాంతి నొందిరి. అయితే అందురు మార్పు చెందలేదు. 5-12వచనములు.

రోమా నుండి వచ్చిన వారిలో యూదా మతము నుండి మారిన కొందరు వీరిలో వుండిరి. 11వచనము.

కొందరు వీరు క్రొత్త మద్యముతో నిండియున్నారని అపహాస్యము చేసిరి. 13వచనము.

యేసు చేసిన అద్భుతములు మహత్కార్యములను, సూచక క్రియలను వారు ఎరుగుదురు అని పేతురు కొంత మంది ప్రజలను ఉద్దేశించి మాట్లాడెను. 22వచనము.

ఈ యూదులు కొందరు యేసును చంపుటకు సహాయపడిరి. 23వచనము. వాస్తవానికి ఈ తరము చెడిపోయిన తరము. 40వచనము.

ఇంకను విశ్వాసులు యెరూషలేములోనున్న యూదుల అభిమానము పొంది కలిసి ఆనందించిరి. 47. “యూదయ మనుష్యులారా, యెరూషలేములో కాపురమున్న సమస్తజనులారా” 14వచనము. కొందరు అన్యులు కూడా వారితో కలిసి ఉండ వచ్చును.

యూదులు (సద్దూకయ్యులు మరియు పరిసయ్యులు) కలిసి దుష్టులైన రోమీయుల సహాయముతో యేసుని సిలువ వేయించి చంపిరి. 23వచనము.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. థెయొఫిలాకు లూకా తెలియపర్చిన గత పుస్తకము యొక్క పేరు ఏమైయుండెను?
2. ఈ వృత్తాంతములో సమస్త అధికారము కలిగిన వారుగా ఎవరు కనిపించారు?
3. ప్రభువైన యేసుకు చేయబడిన మొదటి ప్రార్థన విన్నపము ఏమిటి?
4. అపొస్తలులు ఎక్కడ వేచియుండాలి మరియు వారు ఎవరి కొరకు వేచియుండాలి?
5. యేసు పరలోకములోనికి కొనిపోబడుటను శిష్యులు చూసియుండగా ఆయన మరల తిరిగి వచ్చునని దేవుడు వారికి ఎలా అభయమిచ్చాడు?
6. మేడ గదిలో కూడియున్న నూట ఇరవై మంది వ్యక్తులలో ఇతర స్త్రీల మధ్యలో ప్రత్యేకమైన స్త్రీ ఎవరు?
7. వారి పనిలో మొదటి క్రమం ఏమైయుండెను?
8. ఈ కూడిక యొక్క అవసరతను గూర్చి పరిశుద్ధాత్మ ఎవరితో మాట్లాడెను?
9. యోవేలు ప్రవచన నేర్పు యొక్క ప్రభావము అనేది ఈ అంత్య దినములలోని మొదటి దినమును ఎలా ప్రభావితం చేసింది?
10. దేవుడు దావీదుకు చేసిన వాగ్దాన నెరవేర్పు ఈ దినమును ఎలా ప్రభావితం చేసింది?
11. ఈ పెంతెకొస్తు దినమున ఈ సంఘటన కొరకై సిద్ధపరచటానికి “ముందుగా సంకల్పించబడిన” ఆయన ప్రణాళికను బట్టి దేవుడు ఏమి చేసెను?
12. ఆ దినమున జరుగుచుండిన సంగతులకు సంబంధించి యేసుక్రీస్తును “నజరేయుడైన యేసు”గా గుర్తించేలా పేతురుకు ఆవశ్యకమైనది ఏమిటి?
13. పేతురు నజరేయుడైన యేసును “ప్రభువుగాను మరియు క్రీస్తు” గాను ప్రకటించాడు. ఆ దినమున కూడి వచ్చిన ప్రజల గుర్తింపునకు సంబంధించి వారి గతము నకు ఏ పాత్ర వారికి తగినట్లుగా ఉంటుంది? వారి భవిష్యత్తునకు ఏ పాత్రను అన్వయించవచ్చును?
14. ఈ పెంతెకొస్తు దినమునకు ముందే యేసుక్రీస్తు రాజుగా మారెను. ఆయన ఎంత కాలము పరిపాలించును?
15. క్రొత్త బాప్తిస్మము ద్వారా, తమ భక్తిహీనతను గూర్చి మారుమనస్సు పొందు వారికి పాపక్షమాపణ అనుగ్రహించబడినది. యేసు ఈ పాత్రలలో దేనికి సంబంధించిన వాడై యున్నాడు: ఎ. యాజకత్వము. బి. రాజరికము.
16. ఆ దినమున యూదుల యెదుట ఎంత మంది అపొస్తలులు నిలుచున్నారు?
17. యేసు రక్తమందలి క్రొత్త నిబంధన ప్రకారము మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందిన వారు దేవుని మనస్సు నుండి తమ పాపములను తొలగించుకున్నారు. (లూకా 22:20; హెబ్రీ. 10:12). వారు భౌతికముగా చనిపోయేంత వరకు గాని లేదా విశ్వాసము ద్వారా జీవించడము ఆపివేసేంత వరకు గాని వారి సహవాస ములో భాగముగా మారింది ఎవరు?
18. దేవుడు మరొకసారి భూమి మీద నున్న పరిపక్వత గల ప్రజలందరి మధ్య ‘ఒక వేరుచేసే గీతను” గీసాడు. ఆత్మీయమైన గీత అనేది ఆయన ప్రజలకును మరియు ఆయనలో

తప్పిపోయిన ప్రజలకును మధ్య గీయబడింది. ఈ దినము యొక్క ముగింపులో ప్రతి ఒక్క పరిపక్వత గల వ్యక్తి దృఢపరచబడే గీత ఏమిటి?

19. మారు మనస్సు పొంది బాప్తిస్మము పొందిన మూడువేల మంది ప్రజల కొరకు అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయములో వాడబడిన గుర్తించే పదజాలము ఏమైయుండెను? పరిపక్వత గల ప్రజలలో మిగిలిన వారిని మీరు ఎలా గుర్తిస్తారు?

20. 3000 మంది విశ్వాసుల సభలోని క్రింది చర్యలను వివరించండి.

ఎ. సామాజికము. బి. ఆత్మీయము. సి. విద్యాపరమైన.